# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023

SIDDIPET




సిద్దిపేటలో లబ్ధిదారులకు బీసీబంధు చెక్కులు పంపిణీ చేస్తున్న ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు

# కుల వృత్తులకు పెద్దపీట

## రాష్ట్రానికే మోడల్ సిద్దిపేట

8

- సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సిద్దిపేటను మరింత అభివృద్ధి చేసుకుందాం
- ఐటీ టవర్ ఏర్పాటుతో 1000 మందికి ఉద్యోగాలు
- మీ కోసం నిత్యం 18 గంటలు పనిచేస్తున్నా
- మరింత సేవ చేసేందుకు మీ ప్రేమ, ఆశీర్వాదం కావాలి
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- సిద్దిపేటలో బీసీ బంధు చెక్కులు, గృహలక్ష్మి ప్రొసీడింగ్స్, జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు పంపిణీ
- పెద్దఎత్తున హాజరైన లబ్ధిదారులు

**స్వరాష్ట్రంలో ప్రభుత్వం** కులవృత్తులకు పెద్దపీట వేసిందని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో శుక్రవారం లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులు,గృహలక్ష్మి ప్రొసీడింగ్స్, జర్నలిస్టులకు ఆయన ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రానికే సిద్దిపేట మోడల్‌గా మారిందన్నారు. మీకోసం నిత్యం 18 గంటలు శ్రమిస్తున్నా,ఇదే స్ఫూర్తితో మరింత సేవ చేసేందుకు మీ ప్రేమ, ఆశీర్వాదం కావాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సిద్దిపేటను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. సిద్దిపేటలో ఐటీ టవర్ ఏర్పాటుతో 1000 మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. గత పాలకుల మాటలు కేవలం గోడమీద రాతలుగానే మిగిలాయని, సీఎం కేసీఆర్ చొరవతో ఇవాళ అన్నీ నిజం చేసుకున్నామని చెప్పారు. ఒకప్పటి సిద్దిపేటకు ఇప్పటి సిద్దిపేటకు ఎంతో మార్పు వచ్చిందన్నారు. జిల్లాలో అత్యధికంగా బీసీ రుణాలు అందించినట్లు గుర్తుచేశారు.

*– సిద్దిపేట,అక్టోబర్ 6*



సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో విద్యార్థినులకు అల్పాహారం అందిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ తదితరులు

# బ్రేక్‌ఫాస్ట్ అదుర్స్

## ముఖ్యమంత్రి అల్పాహార పథకం షురూ..

- విద్యార్థుల్లో పౌష్టికాహార లోపానికి చెక్
- ఆరోగ్యం, మానసిక ఎదుగుదలకు దోహదం
- మానవీయకోణంలో స్పందించిన సర్కారు
- పేద విద్యార్థులకు అండగా ప్రభుత్వం
- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే పిల్లలకు** పౌష్టికాహారం అందించేందుకు సర్కారు మానవీయకోణంలో స్పందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా బ్రేక్‌ఫాస్ట్ సౌకర్యం కల్పించేందుకు శ్రీకారం చుట్టింది. జిల్లాలో ముఖ్యమంత్రి అల్పాహార పథకం శుక్రవారం ప్రారంభమైంది. సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, కోహెడ మండలం బస్వాపూర్ ఉన్నత పాఠశాలలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, మర్కూక్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, దుబ్బాకలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ 'మన ఊరు–మనబడి'లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. *– సిద్దిపేట జిల్లానెట్‌వర్క్, అక్టోబర్ 6*

# భద్రతకు భరోసా

8

- ప్రజల అవసరాలకు అనుగుణంగానే బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన
- పోలీస్ శాఖను బలోపేతం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- ప్రజలకు అందుబాటులో ఫైర్‌స్టేషన్ల ఏర్పాటు
- హుస్నాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**ప్రజల భద్రతకు సీఎం** కేసీఆర్ భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంతోపాటు నిధులు కేటాయిస్తున్నదన్నారు. ప్రజారంజక పాలన కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి గల్లీకి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ నీరు సరఫరా, మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో హుస్నాబాద్ పట్టణాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఫైర్, నీటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడడంలో అగ్నిమాపక సిబ్బంది ముందుండి పనిచేస్తున్నారని గుర్తుచేశారు. నగర పంచాయతీగా ఉన్న హుస్నాబాద్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

*– హుస్నాబాద్, అక్టోబర్ 6*



హుస్నాబాద్‌లో పబ్లిక్ పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



గజ్వేల్ సమీకృత మార్కెట్‌లో అమ్ముతున్న పండ్లు, పూలు

# నాడు ఇబ్బందులు.. నేడు సౌలత్‌లు

- గజ్వేల్‌లో సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్
- రూ.22.85కోట్లతో నిర్మాణం
- రోజుకు నాలుగు టన్నుల కూరగాయల విక్రయం
- ఆనందం వ్యక్తం చేస్తున్న వ్యాపారులు

5